క్లుప్తంగా

ప్రజాసేవకు అవకాశం ఇవ్వండి


కంభం విజయరాజు

చింతలపూడి : ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని ఒక్క అవకాశం ఇవ్వండి అని వైఎస్సార్ సీపీ చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు కోరారు. ఆదివారం చింతలపూడిలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉన్నత ఉద్యోగం చేసుకుంటున్న తాను దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితోనే ప్రజాసేవ చేయడానికే వచ్చానన్నారు. చింతలపూడి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దతానని చెప్పారు. తాను స్థానికుడినవ్వడం వల్ల నియోజకవర్గ సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే అనేక సేవా కార్యక్రమాలు చేశానని గుర్తుచేశారు. నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి సాగు నీరు అందించడానికి కృషి చేస్తానని చెప్పారు. పట్టణంలో సెంటర్ లైటింగ్‌తో పాటు ప్రతి వీధిలోనూ సీసీ రోడ్లు ఏర్పాటు చేయిస్తానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమల్లోకి తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. జగనన్న స్ఫూర్తితో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. నిత్యం కార్యకర్తలకు అందుబాటులో అండగా ఉంటానని చెప్పారు. టీడీపీ కూటమి మ్యానిఫెస్టో పూర్తిగా కాపీ పేస్ట్ అన్నారు. 2014లో ఇచ్చిన ఒక్క హామీనీ నిలబెట్టుకోలేని చంద్రబాబు మళ్లీ ప్రజల్ని మోసం చేయడానికి వస్తున్నారని తెలిపారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పేదలకు మేలు చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు.

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి ఒక భక్తుడు ఆదివారం రూ.1,00,016 విరాళంగా అందజేశారు. విజయవాడకు చెందిన ఎ.రవీంద్రనాథ్ ముందుగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామి, అమ్మవార్లను దర్శించారు. విరాళం మొత్తాన్ని ఆలయ కార్యాలయంలో జమచేశారు. దాతకు ఆలయ సూపరింటెండెంట్ రమణరాజు విరాళం బాండ్ పత్రాన్ని అందజేశారు.

పోలవరంలో వైఎస్సార్ సీపీ బావుటా


రాజవరంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ దాసరి లక్ష్మి

కొయ్యలగూడెం: పోలవరం అసెంబ్లీ నియోజకవర్గంలో మరోమారు వైఎస్సార్ సీపీ జెండా ఎగరబోతోందని జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. రాజవరం గ్రామంలో ఆదివారం సర్పంచ్‌ల చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏలేటి చిన్న తుక్కయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంపీగా కారుమూరు సునీల్ లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో, ఎమ్మెల్యేగా తెల్లం రాజ్యలక్ష్మి 50 వేలకుపైగా మెజారిటీతో గెలవబోతున్నారని జోస్యం చెప్పారు. పోలవరం నియోజకవర్గంలో విజయం సాధించే పార్టీ రాష్ట్రంలో అధికారం చేపడుతుందనే సంప్రదాయం కొనసాగుతోందని తెలిపారు. పోలవరంలో వైఎస్సార్ సీపీ గెలవడంతోపాటు రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి పాలన మరోమారు రాబోతుందని అన్నారు. తన పార్టీ గుర్తుపై తానే ఓటు వేయలేని దుస్థితి పవన్‌కల్యాణ్‌దని, అటువంటి వ్యక్తి రాష్ట్రాన్ని ఏలతాడు అనుకోవడం అజ్ఞానమని తెలిపారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌కి ఓటు హక్కు లేకపోగా ఆయన ఓటు హక్కు ఉన్న మంగళగిరిలో కూటమి అభ్యర్థి గుర్తు సైకిల్‌పై పవన్ కళ్యాణ్ ఓటు వేయాల్సి రావడం సిగ్గుచేటు అన్నారు. ల్యాండ్ యాక్ట్‌పై కూటమి చేసిన దుష్ప్రచారాన్ని ప్రజలు సమర్థవంతంగా తిప్పి కొడుతున్నారని, కూటమి మ్యానిఫెస్టోను కూడా మేము నమ్మడంలేదని తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు కంచర్ల అన్నవరం, అనంతల సుబ్బారావు, శ్రీరంగనాలయం కాశీ విశ్వనాథం, కోన గంగరాజు, మాజీ సర్పంచ్ పాముల నాగ మునిస్వామి, పంతెన రాంబాబు, నేలపోలు సూరిబాబు, పంతెన మురళీ కృష్ణ, ఎస్కే మస్తాన్, తీపర్తి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

జంగారెడ్డిగూడెం: ఆర్థిక బాధలు తాళ్లలేక పురుగుమందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం. జంగారెడ్డిగూడెం పట్టణంలోని రామచంద్రాపురానికి చెందిన కాశి మంగరాజు (24)కు పావనితో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక పాప ఉంది. ఈ నెల 11న పావని ఓటు వేయడానికి సత్తుపల్లి పుట్టింటికి వెళ్లింది. అదే రోజు మధ్యాహ్నం మంగరాజు ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది పురుగుమందు తాగి ఇంటికి వచ్చి వాంతులు చేసుకున్నాడు. దీనిని గమనించి మంగరాజు తల్లి స్థానిక ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లింది. 12వ తేదీ ఉదయం పరిస్థితి విషమించడంతో మంగరాజు మృతిచెందాడు. పావని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

పోలవరంలో మళ్లీ ఎగరనున్న వైఎస్సార్ సీపీ జెండా


కొమ్ముగూడెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్యలక్ష్మి (ఫైల్)


బుట్టాయగూడెంలో నిర్మించిన గ్రామ సచివాలయం →

- పోలవరం నియోజకవర్గంలో రూ.కోట్ల మౌలిక నదుపాయాలు
- అర్హులందరికీ లబ్ధి
- ప్రచారంలో దూసుకెళ్లిన అభ్యర్థి రాజ్యలక్ష్మి

బుట్టాయగూడెం: పోలవరం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా మరోసారి ఎగరనుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడచిన ఐదేళ్లలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయడం, నవరత్న పథకాలు వైఎస్సార్ సీపీ గెలుపునకు శ్రీరామరక్షగా నిలవున్నాయి. అమ్మఒడి, రైతు భరోసా, విద్యా దీవెన, విద్యా కానుక, చేయూత, వృద్ధులకు, వితంతువులకు పింఛను వంటి పథకాల లబ్ధి వలంటీర్ల వ్యవస్థ ద్వారా అర్హులకు నేరుగావైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందజేసింది. ప్రజలకు భవిష్యత్‌పై భరోసా కల్పించింది.

రూ.932.14 కోట్ల లబ్ధి

నియోజకవర్గంలోని బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, పోలవరం, వేలేరుపాడు, కుక్కునూరు, టి.నర్సాపురం మండలాల పరిధిలో గడచిన ఐదేళ్లలో సంక్షేమ పథకాల ద్వారా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రూ.923.14 కోట్లు అర్హుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసింది. నాడు-నేడు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లు వంటి భవనాల నిర్మాణాలతో గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఒక్కో సచివాలయానికి రూ.40 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మించారు. సుమారు రూ.665.77 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తిచేశారు. సంక్షేమం, అభివృద్ధి చూసిన ప్రజలు సీఎం జగన్‌కే జై కొడుతున్నారు. ప్రజల ఆరోగ్యానికి ఆరోగ్యశ్రీ, ఫ్యామిలీ డాక్టర్, 108, 104, బైక్ అంబులెన్స్‌లు అండగా నిలిచాయి.

వినూత్న ప్రచారం

వైఎస్సార్ సీపీ నుంచి పోటీలో ఉన్న తెల్లం రాజ్యలక్ష్మి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో విస్తృత ప్రచారం చేశారు. ఓటర్లను ఆకట్టుకున్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తేనే పథకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోకు కూడా ప్రజలు మద్దతు తెలిపారు. ఆమె ప్రచారం ప్రతిపక్ష అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెట్టాయి. ఐదేళ్లపాటు కోడికుయ్యక మునుపే పింఛను అందుకున్న అవ్వతాతలను గడచిన రెండు నెలలపాటు చంద్రబాబు పెట్టిన ఇబ్బందులకు వారు శాపనార్థాలు పెడుతున్నారు. చంద్రబాబు వాగ్దానాలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు. నిన్ను నమ్మం బాబు అంటూ తెగేసి చెబుతున్నారు. కోవిడ్ సమయంలో కనీసం ప్రజల పరిస్థితిని కూడా అడిగి తెలుసుకోని నేతలు నేడు ఓట్ల కోసం గ్రామాల్లోకి రావడం పట్ల కూడా ప్రజల నుంచి అసహనం వ్యక్తమవుతోంది. అయితే ప్రజలను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నం చేసినప్పటికీ 'మా నమ్మకం నువ్వే జగన్' అంటూ నినదిస్తున్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ క్లీన్ స్వీప్ చేయడం ఖాయంగా కనిపిస్తుంది.

ప్రజాపాలనలో సంక్షేమ ఫలాలు

పథకం	లబ్ధిదారులు	రూ.కోట్లలో
జగనన్న విద్యాదీవెన	5,016	26.16
జగనన్న వసతి దీవెన	4,326	12.51
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	7,736	19.24
వైఎస్సార్ ఆసరా	72,209	114.29
వైఎస్సార్ పింఛను కానుక	42,410	444.85
వైఎస్సార్ రైతు భరోసా	40,570	93.33
అమ్మ ఒడి	89,220	133.83
వైఎస్సార్ చేయూత	18,557	58.14
జగనన్న తోడు	8,516	8.5
కాపు నేస్తం	3,776	9.09
వాహన మిత్ర	1,367	3.20
పంటల ఉచిత భీమా	3,316	85.54
ఈబీసీ నేస్తం	1,651	2.47
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	16,000	12

అభివృద్ధి పథకాలు వెచ్చించిన మొత్తం రూ. కోట్లలో..

పథకం	లబ్ధిదారులు	రూ.కోట్లలో
నాడు- నేడు	158 పాఠశాలలు	50.69
సచివాలయాలు	107	47.08
రైతు భరోసా	107	23.50
విలేజ్ క్లినిక్‌లు	80	14.40
సీసీ రోడ్లు	91	10.65
సత్యసాయి వాటర్ పథకం	170 గ్రామాలు	10
పేదలందరికీ ఇళ్లు	6191	ఇంటికి లక్ష


పులిరామన్నగూడెంలో రూపుదిద్దుకున్న పాఠశాల


రెడ్డిగణపవరంలో నిర్మించిన పాల శీతలీకరణ కేంద్రం



మేడపల్లిలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం


రెడ్డిగణపవరంలో నిర్మించిన రైతుల ధాన్యం నిల్వ చేసే గోడౌన్

చింతలపూడిలో వీస్తున్న ఫ్యాను గాలి

పథకాలు, నిర్మాణాలు వెచ్చించిన మొత్తం రూ.కోట్లలో..

నాడు-నేడు ఫేజ్-1	92	18.08
ఫేజ్-2	163	60.49
రైతు భరోసా కేంద్రాలు	89	17.22
సచివాలయాలు	89	35.6
విలేజ్ క్లినిక్స్	61	11.22
పంచాయతీరాజ్ శాఖ సీసీ రోడ్లు	153	18.18
ఆర్అండ్‌బీ రోడ్లు	11	58.89
సీసీ డ్రెయిన్లు	19	3.73
తాగునీటి ప్రాజెక్టులు	145	13.73
అంగన్‌వాడీ కేంద్రాలు	18	2.75
డిజిటల్ లైబ్రరీలు	35	6.8
బల్క్ మిల్క్ సెంటర్లు	25	3.61
ఖమ్మం, దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి పనులు		4.609
చింతలపూడిలో 100 పడకల ఆసుపత్రి		25
తమ్మిలేరు ప్రాజెక్టు అభివృద్ధి పనులు		16
జలజీవన్ మిషన్ కుళాయి పథకం 350 పనులు		21
కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు	106	3.18


చింతలపూడిలో నిర్మాణం పూర్తి కావచ్చిన 100 పడకల ఆసుపత్రి


నాగిరెడ్డిగూడెం జగనన్న కాలనీ

- టీడీపీని వెన్నాడుతున్న ఓటమి భయం
- కాంగ్రెస్ నామమాత్రపు పోటీ

చింతలపూడి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి గడపనూ పలకరించాయి. ప్రతి ఇంట్లోనూ రూ.లక్షల్లో లబ్ధి చేకూరింది. ఎన్నికల మేనిఫెస్టో కూడా ఆమోదయోగ్యంగా, ప్రజలకు మేలు చే సేందిగా ఉంది. ఇవన్నీ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు విజయానికి దోహద పడనున్నాయని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. విజయరాజు చింతలపూడి, జంగారెడ్డిగూడెం పట్టణాలతో పాటు లింగపాలెం, కామవరపుకోట, జంగారెడ్డిగూడెం, చింతలపూడి మండలాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి హామీలిచ్చారు. నియోజకవర్గంలో టీడీపీకి ఎదురుగాలి వీస్తోంది. అష్టకష్టాలు పడి టీడీపీ టిక్కెట్ దక్కించుకున్న రోషన్ కుమార్‌కు ఆధిపత్య పోరు, కుల సమీకరణలు ఇబ్బంది పెడుతున్నాయి. జనసేన ఓట్లు తనకు బదిలీ అవుతాయా లేదా అన్న మీమాంసం టీడీపీలో నెలకొంది. బీజేపీతో జతకట్టిన టీడీపీ, జనసేన కూటమికి ఓట్లు వేసే ప్రస క్తే లేదని ముస్లింలు, క్రిస్టియన్ ఓటర్లు పేర్కొంటున్నారు. టీడీపీ ఎంపీ అభ్యర్థి పుట్ట మహేష్ యాదవ్ నాన్ లోకల్ కావడం, అసెంబ్లీ అభ్యర్థి రోషన్ ఎన్ఆర్ఐ కావడం ఆ పార్టీకి మైనస్‌గా పలువురు చెబుతున్నారు. కాంగ్రెస్ నుంచి పోటీ నామమాత్రమనే పలువురు పేర్కొంటున్నారు.

జగన్ పాలనలో సంక్షేమ ఫలాలు ఇలా..

పథకం	లబ్ధిదారులు	రూ.కోట్లలో
వైఎస్సార్ పింఛన్ కానుక	38,643	368.80
అమ్మ ఒడి	28,966	124.14
వైఎస్సార్ చేయూత	17,269	73.92
వైఎస్సార్ ఆసరా	5,962	265.62
వైఎస్సార్ రైతు భరోసా	45,313	201.31
వైఎస్సార్ సున్నా వడ్డీ	60,586	32.23
వైఎస్సార్ కాపు నేస్తం	3,294	13.12
ఉచిత పంటల బీమా	2,966	1.94
జగనన్న విద్యా దీవెన	14,656	43.72
జగనన్న వసతి దీవెన	11,312	15.79
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	2,409	6.58
వైఎస్సార్ బీమా	754	12.81
రైతు ఇన్‌పుట్ సబ్సిడీ	3,098	1.54
వైఎస్సార్ వాహన మిత్ర	1,520	5.54
సున్నా వడ్డీ పంట రుణాలు	10,753	5.39
జగనన్న చేదోడు	1,767	3.94
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	11,281	45.36
తెల్లరేషన్ కోవిడ్ సాయం	71,978	7.19
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	7,079	9.77
కల్యాణమస్తు	140	2.02
పాస్టర్లకు గౌరవ వేతనం	188	12.90

నాన్ డీబీటీ పథకాల లబ్ధి

పథకం	లబ్ధిదారులు	రూ.కోట్లలో
జగనన్న తోడు	7,881	16.65
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	10,930	25,34
జగనన్న గోరుముద్ద	15,552	15.49
జగనన్న విద్యా కానుక	18,190	10.45
ఇళ్ల స్థలాలు	12,000 మందికి	
భూ సేకరణ, స్థలాల అభివద్ధికి	రూ.10.83 కోట్లు మంజూరు	


ఖమ్మం, దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి పనులు


సీతానగరంలో నాడు-నేడు నిధులతో అభివృద్ధి చేసిన పాఠశాల


కామవరపుకోటలో నిర్మించిన వెల్‌నెస్‌సెంటర్


లింగపాలెంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం


చింతలపూడి - ఏలూరు రహదారిని అభివృద్ధి చేసిన దృశ్యం

ఉదయం 7 గంటల నుంచే పోలింగ్

ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

బుట్టాయగూడెం: సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. పోలవరం నియోజకవర్గంలో 284 పోలింగ్ కేంద్రాలకు ఆదివారం సాయంత్రం ఈవీఎంలను తరలించారు. కేఆర్‌పురం ఐటీడీఏ వద్ద ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం సూర్యతేజ పర్యవేక్షణలో ఈవీఎంలు, ఇతర ఎన్నికల సామగ్రిని ఎన్నికల సిబ్బందికి అందజేశారు. సుమారు 2000 మందికిపైగా సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. సుమారు 80 బస్సుల్లో పోలింగ్ కేంద్రాలకు సామగ్రిని తరలించారు. సోమవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సదుపాయాలన్నీ అధికారులు కల్పించారు. పోలవరం నియోజకవర్గంలో గుర్తించిన 146 సమస్యాత్మక గ్రామాల్లో అదనపు బలగాలను నియమించారు. వెబ్ కాస్టింగ్ కూడా ఏర్పాటు చేశారు. రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు ఆరు పోలింగ్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు. మైక్రో అబ్జర్వర్‌లను నియమించారు. ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆర్వో సూర్యతేజ కోరారు.



చింతలపూడి: పోలింగ్ సామగ్రి కేంద్రం వద్ద ఉన్న సిబ్బంది

పోలింగ్‌కు పక్కా ఏర్పాట్లు

చింతలపూడి : సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశారు. చింతలపూడి ఏఎంసీ ఆవరణలో ఆదివారం పోలింగ్ సిబ్బందికి ఈవీఎం, వీవీపాట్‌లు, ఇతర పోలింగ్ సామగ్రిని అందజేశారు. వీటిని బస్సుల్లో పోలింగ్ కేంద్రాలకు తరలించారు. చింతలపూడి నియోజకవర్గంలోని 273 పోలింగ్ స్టేషన్లకు సుమారు 2,500 మంది సిబ్బందిని నియమించారు. గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. 172 సమస్యాత్మక గ్రామాలను గుర్తించారు. కొత్త ఓటర్లతో కలిపి నియోజకవర్గంలో మొత్తం 2,71,374 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,33,512 మంది పురుషులు, 1,37,821 మంది స్త్రీలు, 41 మంది ఇతరులు ఉన్నారు. సోమవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రిటర్నింగ్ అధికారి కె.అద్దయ్య అన్నారు. రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.


బుట్టాయగూడెం : సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్వో సూర్యతేజ

సార్వత్రిక పోరుకు సర్వం సిద్ధం

ద్వారకాతిరుమల: సార్వత్రిక పోరుకు సర్వం సిద్ధమైంది. మండలంలోని 64 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల సిబ్బంది ఆదివారం సాయంత్రానికే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారని తహసీల్దార్ జి.రవికాంత్ తెలిపారు. మండలంలో 28,604 పురుష ఓటర్లు, 29,366 మహిళా ఓటర్లు, ఇద్దరు థర్డ్ జెండర్‌లు, మొత్తం 57,972 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్టు ఆయన పేర్కొన్నారు.